నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 11 సంచిక: 437 | గురువారం, 8 ఆగస్టు 2024 | పేజీలు - 6 | వెల : 3/-




## తెలంగాణకు భారీ వర్ష సూచన..



### ఆ 6 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

వాస్తవ తెలంగాణ న్యూస్ : గత నాలుగైదు రోజులుగా శాంతించిన వరుణుడు మళ్లీ ప్రతాపం చూపించనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణకు భారీ వర్ష సూచన చేసింది హైదరాబాద్ వాతావరణ శాఖ. పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావం రాష్ట్రంలో కనిపిస్తోంది. ఈ ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో బుధవారం నుంచి 3 రోజుల పాటు తేలిక పాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమంలోనే తెలంగాణలోని ఆరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ.వర్షాల నేపథ్యంలో ఆదిలాబాద్, కొమురం భీం, మంచిర్యాల, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ రోజు ఉదయం నుంచి వాతావరణం మేఘావృతమై మబ్బులు కుమ్ముకుంది. అక్కడక్కడ చిరుజల్లులు కురుస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఇప్పటికే మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.అటు, ఏపీలో ఈ ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రోజు నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈరోజు అల్లూరి సీతారామరాజు, విజయనగరం, బాపట్ల, కృష్ణా, పార్వతీపురం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా

## నేడు ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడితో

# సీఎం రేవంత్ కీలక భేటి

వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణకు పెట్టుబడులే టార్గెట్‌గా సీఎం రేవంత్‌రెడ్డి బృందం అమెరికాలో బిజీబిజీగా పర్యటిస్తోంది. నాల్గవ రోజు పర్యటనలో పలువురు ప్రముఖులతో భేటీ అయిన సీఎం రేవంత్ టీమ్. ఆర్సీసీయం, ట్రైజిన్ టెక్నాలజీస్, స్వచ్ఛ్ బయో సంస్థ లాంటి కంపెనీలతో పెట్టుబడుల ఒప్పందాలు చేసుకుంది. న్యూయార్క్ పర్యటన తర్వాత వాషింగ్టన్ చేరుకున్న సీఎం రేవంత్ బృందం. ఇవాళ ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశం కానుంది. అమెరికాలో సీఎం రేవంత్‌రెడ్డి టీమ్ పర్యటన కొసాగుతోంది. తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాలో బిజీబిజీగా గడుపుతోంది. పలు కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహిస్తూ.. పెట్టుబడుల ఒప్పందాలు చేసుకుంటోంది. నిన్న ప్రముఖ ఐటీ కంపెనీ కాగ్నిజెంట్‌తో ఒప్పందం చేసుకున్న సీఎం రేవంత్ బృందం.. తాజాగా మరికొన్ని కంపెనీలతోనూ డీల్ కుదుర్చుకుంది. ఈ క్రమంలోనే.. అసెట్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ సర్వీసెస్, అడ్వాన్స్‌డ్ డేటా ఆపరేషన్స్‌లో ఆర్సీసీ-యం హైదరాబాద్‌లో కంపెనీ ఏర్పాటుకు ముందుకొచ్చింది. ఆర్సీసీయం సీఈవో గౌరవ-సూరి, ఇతర ప్రజాప్రతినిధులతో సీఎం రేవంత్ బృందం జరిపిన చర్చల్లో కంపెనీ ఏర్పాటు ఒప్పందం కుదిరింది. అమెరికా వెలుపల తొలిసారి హైదరాబాద్‌లో కంపెనీ చేయబోతున్నట్లు ఆర్సీసీ-యం వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వ సాయంతో తమ సేవలను మరింత విస్తరించనున్నట్లు కంపెనీ తెలిపింది. గొప్ప టాలెంట్ ఫోర్స్, సహజసిద్ధ లొకేషన్, స్కిల్స్ కలిగిన ఎంప్లాయిస్ అందుబాటులో ఉండడంతో హైదరాబాద్‌లో డేటా సొల్యూషన్ సర్వీసులను అభివృద్ధి చేస్తున్నామన్నారు ఆర్సీసీయం సీఈవో గౌరవ్ సూరి. దాంతో.. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500మంది అత్యాధునికి సాంకేతిక నైపుణ్యం కలిగినవారికి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.మరోవైపు.. సీఎం రేవంత్‌రెడ్డితో స్వచ్ఛ్ బయో కంపెనీ ఛైర్మన్ ప్రవీణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. తెలంగాణలో వెయ్యి కోట్ల పెట్టుబడులకు స్వచ్ఛ్ బయో కంపెనీ అంగీకరించింది. దీని ద్వారా తెలంగాణలో జీవ ఇంధన ప్లాంటు నెలకొల్పనున్నట్లు వెల్లడించింది. సీఎం రేవంత్‌ను హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రతినిధులు కలిశారు. హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రకటించింది. అలాగే.. సీఎం రేవంత్ టీమ్‌తో ట్రైజిన్ టెక్నాలజీస్ ప్రతినిధులు భేటీ అయ్యారు. తెలంగాణలో ఏఐ సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చారు. ఫలితంగా.. మూడేళ్లలో వెయ్యికి పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు ట్రైజిన్ కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. అటు.. న్యూయార్క్‌లో పలు కంపెనీల ఒప్పందాల తర్వాత వాషింగ్టన్ చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి బృందం.. ఇవాళ ప్రపంచ



బ్యాంకు అధ్యక్షుడితో సమావేశం అవుతారు. అటు..పెప్సీకో యాజమాన్యంతో చర్చలు జరపనున్నారు.అంతకుముందు.. నాల్గవ రోజు పర్యటనలో అమెరికాలోని పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశయ్యారు. తెలంగాణ అంటేనే పెట్టుబడులకు గమ్యస్థానం అని.. దానికి తగ్గట్లే.. కొత్త పారిశ్రామిక విధానం రూపొందిస్తున్నామన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని.. ఏఐ హబ్, మెడికల్, టూరిజం, స్పోర్ట్స్‌తో పాటు.. ఫార్మా విలేజ్‌లు అభివృద్ధి చేస్తామన్నారు. చైనాకు ప్రత్యామ్నాయ ఉత్పత్తి కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని వెల్లడించారు సీఎం రేవంత్. మె-ంత్తంగా%ొ% తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం అమెరికాలో వేట కొనసాగిస్తోంది. పెట్టుబడులకు సంబంధించి పలు కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటూ ముందుకెళ్తోంది.

# ఏపీ కేబినెట్ నిర్ణయాలు



వాస్తవ తెలంగాణ న్యూస్, ఆంధ్రప్రదేశ్ :ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆ వివరాలను మంత్రి పార్థసారధి మీడియాకు వెల్లడించారు.స్థానిక సంస్థలు, సహకారం సంఘాల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులు అనే నిబంధనను రద్దు చేస్తూ మంత్రివర్గం తీర్మానించింది రిజర్వాయర్, చెరువుల్లో పబ్లిక్ ఆక్షన్‌ను రద్దు చేసి స్థానిక మత్స్యకారులకు అవకాశం కల్పించాలని నిర్ణయించింది ప్రస్తుత ఎక్సైజ్ పాలసీని తప్పించి.. కొత్త ఎక్సైజ్ పాలసీ రూపొందించేందుకు కెబినెట్ ఆమోదం తెలిపింది. అక్టోబర్ 1 నుంచి ఏపీలో కొత్త మద్యం పాలసీ జగన్ ఫొటో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాల స్థానంలో.. రాజముద్ర ఉన్న కొత్త పుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. మావోయిస్టులపై మరో ఏడాది నిషేధం పొడిగిస్తూ క్యాబినెట్‌లో తీర్మానం చేశారు నూతన మెడికల్ కాలేజీల్లో 100 సీట్లతో %వీదీదూ% కోర్సులు త్వరలో రెవెన్యూ, గ్రామ సభల నిర్వహణ జిల్లాల్లో రెవెన్యూ అధికారులు తిరగాలని ఆదేశం రాష్ట్రంలోకి అక్రమ మద్యం రాకుండా చర్యలు గుజరాత్ లోని పీపీపీ మోడల్ ను అధ్యయనం చేయాలని సీఎం ఆదేశం సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరును తొలగించేందుకు కేబినెట్ ఆమోదం 3 నెలలపాటు 22ఏలోని భూముల రిజిస్ట్రేషన్లు నిలిపివేత సున్నిపెంటలో గత ప్రభుత్వం కేటాయించిన భూమిని రద్దు గత ప్రభుత్వ హయాంలో తెచ్చిన 217 జీవో రద్దు

# రాజ్యసభ ఉప ఎన్నికలకు షెడ్యూల్ రిలీజ్

రాజ్యసభ ఉప ఎన్నికలకు షెడ్యూడ్ రిలీజైంది. ఖాళీ అయిన 12




స్థానాలకు షెడ్యూల్ విడులైంది. తొమ్మిది రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాలకు సెప్టెంబర్ 3 న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం బుధవారం వెల్లడించింది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఆగస్టు 26-27 గా ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆగస్టు 14న రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని, ఎన్నికల పత్రాల దాఖలుకు ఆగస్టు 21 చివరి తేదీ అని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తెలిపింది. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా సహా పలువురు సిట్టింగ్ సభ్యులు లోక్‌సభకు ఎన్నికైన తర్వాత పది స్థానాలు ఖాళీ అయ్యాయి. దీంతోపాటు సభ్యులు రాజీనామా చేయడంతో రెండు స్థానాలు ఖాళీ అయ్యాయి. 12 సీట్లలో.. అస్సాం, బీహార్, మహారాష్ట్ర నుంచి రెండు చొప్పున.. హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర, తెలంగాణ, ఒడిశా నుంచి ఒకటి చొప్పున సీట్లు ఉన్నాయి.. ఈసీ ప్రకటన ప్రకారం, ప్రతి రాజ్యసభ స్థానానికి వేర్వేరుగా సెప్టెంబర్ 3న ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. ఇదిలాఉంటే.. రాజ్యసభ ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదలవ్వడంతో తెలంగాణలో మళ్లీ రాజకీయాలు వేడెక్కాయి.. ఇటీవలె కాంగ్రెస్‌లోకి వెళ్లిన కే కేశవరావు (కేకే).. పదవికి రాజీనామా చేయడంతో తెలంగాణలో ఒక స్థానం ఖాళీ అయ్యింది. ఇప్పుడా ఒక్క స్థానమే హాట్ టాపిక్‌గా మారింది. కేకే స్థానంలో ఎవరికి ఆ సీటును కేటాయిస్తారు..? సీనియర్లకు ఛాన్స్ ఇస్తారా..? తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏం ఆలోచిస్తోంది%ొ%? అసలు హైకమాండ్ మదిలో ఏముంది..? అన్న అంశాలపై చర్చ జోరుగా సాగుతోంది. మరోవైపు ఏఐసీసీ అధికార ప్రతినిధి, సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ అభిషేక్‌మను సింఘ్వీకి ఆ సీటు ఇవ్వడం ఖాయమంటూ తెగ ప్రచారం జరుగుతోంది. పార్టీ హైకమాండ్ ఆయనకు దాదాపుగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. ఇటీవల హిమాచల్‌ప్రదేశ్‌లో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి జరిగిన ఎన్నికలో అభిషేక్ సింఘ్వీ అనుకోకుండా ఓటమి పాలయ్యారు. దీంతో ఆయనను మరో చోట నుంచి పెద్దల సభకు పంపాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# బంగ్లాలో రెచ్చిపోయిన అల్లరిమూక..

### 24 మంది సజీవదహనం!

ఢాకా, ఆగస్టు 7: బంగ్లాదేశ్ రణరంగంగా మారింది. అక్కడ నెలకొన్న రాజకీయ సంక్షోభం నేపథ్యంలో అరాచక శక్తులు పేట్రేగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా బీభత్సం సృష్టిస్తున్నాయి. మరోవైపు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ఆర్థికవేత్త ముహమ్మద్ యూనస్ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా మంగళవారం రాత్రి పగ్గాలు చేపట్టారు. అయితే అవామీ లీగ్ పార్టీ అధినేత్రి షేక్ హసీనా రాజీనామా అనంతరం ఆ పార్టీ నేతల ఇళ్లు, వ్యాపారాలను ధ్వంసం చేస్తున్నారు. తాజాగా ఆ పార్టీకి చెందిన ఓ నేత స్టార్ హోటల్‌కి అల్లరిమూక నిప్పంటించారు. జోహెూర్ జిల్లాలో అవామీ లీగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షహిన్ ఛక్లదర్‌కు చెందిన జబీర్ ఇంటర్నేషన్ హోటల్‌లో సోమవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 24 మంది సజీవంగా దహనమయ్యారు. మృతుల్లో ఇండోనేషియాకు చెందిన ఓ వ్యక్తి కూడా ఉన్నాడు. పలువురు హోటల్ సిబ్బంది తీవ్రంగా గాయపడగా.. వారంతా ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఓ గుర్తుతెలియని గుంపు హోటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో నిప్పంటించారు. అది వేగంగా పై అంతస్తులకు వ్యాపించింది. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా పలుచోట్ల చోటు చేసుకున్నాయి. ముష్కరులు బంగబంధు అవెన్యూలోని పార్టీ కేంద్ర కార్యాలయంతో సహా అనేక మంది అవామీ లీగ్ నాయకులు, కార్యకర్తల ఇళ్లు, వ్యాపార సంస్థలు ఏకకాలంలో లక్ష్యంగా చేసుకుని, హింసకు పాల్పడ్డారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారింది. అక్కడ చెలరేగిన హింసలో ఇప్పటి వరకు 440 మందికిపైగా మరణించారు.గత రెండు రోజుల్లోనే పోలీసులు, ఆందోళనకారులకు మధ్య జరిగిన ఘర్షణల్లో దాదాపు 250 మందికి పైగా మరణించి



ఉంటారని స్థానిక మీడియా పేర్కొంది. సోమవారం హసీనా రాజీనామా తర్వాత బంగ్లాదేశ్‌లో హింస మరింత పెరిగింది. హసీనా నిష్క్రమణ వార్త వ్యాపించడంతో ఢాకాతోపాటు ఇతర ప్రాంతాలు హింసాత్మకంగా మారాయి. ప్రభుత్వ ఆస్తులను, హసీనా అధికారిక నివాసాన్ని కూడా ధ్వంసం చేశారు. ఇప్పటి వరకు 11 వందల మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా 1971 స్వాతంత్ర్య సమర యోధుల వారసులకు ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్ కేటాయించడంపై వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే.

# వేం నరేందర్ రెడ్డి దృష్టికి భగాయత్ లే అవుట్ సమస్యలు



**-మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని కోరిన పరమేశ్వర్ రెడ్డి**
**-సానుకూలంగా స్పందించిన నరేందర్ రెడ్డి**
-మరోసారి ఉప్పల్ నియోజకవర్గానికి రానున్న భారీ నిధులు

ఉప్పల్, ఆగస్టు 7( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం మరోసారి భారీగా నిధులు మంజూరు కానున్నాయి. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లను ప్రభుత్వం నిర్మించనుంది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని పరమేశ్వర్ రెడ్డి కలిసి భగాయత్ లే అవుట్ సమస్యలు, ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న అభివృద్ధి, కల్పించాల్సిన సౌకర్యాలు, నిర్మించాల్సిన భవనాలు, ఏర్పాటు చేయాల్సిన కాంప్లెక్స్ లు, ఇతర వాటికి సంబంధించిన అనేక అంశాలను ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి వివరించారు. ఉప్పల్ భగాయత్ రైతు సంఘం అధ్యక్షులు దుబ్బ నరసింహ రెడ్డి, హెచ్ఎండీఏ లే అవుట్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, నియోజకవర్గంలోని కాలనీవాసులు ఇటీవల పరమేశ్వర్ రెడ్డిని వేర్వేరుగా కలిసి



వినతిపత్రం ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రతి డివిజన్ లోనూ స్థలాలను గుర్తించండి: వేం నరేందర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం లోని ప్రతి డివిజన్లో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లను నిర్మించేందుకు కావాల్సిన స్థలాలను గుర్తించాలని వేం నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. ప్రతి డివిజన్లో అన్ని రకాల అభివృద్ధి పనులతో పాటు క్రీడా ప్రాంగణాలు మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లే అవుట్ లోని ఎనిమిదిన్నర ఎకరాల్లో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ నిర్మాణం కూడా చేసేలా కృషి చేయనున్నట్లుగా నరేందర్ రెడ్డి తెలిపారు.

# డ్రైనేజీ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం





**-ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, ఆగస్టు 7( వాస్తవ తెలంగాణ ):** డ్రైనేజీ సమస్యలకు



త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్, బాలాజీ నగర్ ,ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ వంపుగూడలో డ్రెయినేజీ సమస్యలను బుధవారం మేడ్చెల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల సమస్యలను మరుగున పడేశాడని, అభివృద్ధి కుంటుపడిందని వాపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా సమస్యలను గుర్తించి మెరుగైనా పాలన అందించడమే లక్ష్యంగా ప్రజాపాలనతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం లో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అదిక నిధులు తెచ్చి ప్రజల కష్టాలను ప్రాలదోలుతామని అన్నారు ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,మేడ్చెల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ,డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ,మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి ,సీతారాం రెడ్డి ,అంజి రెడ్డి ,రాఘవ రెడ్డి ,పెద్ది సీను ,కాప్రా డివిజన్ అధ్యక్షులు నాగశేషు ,ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ ,మల్ల రెడ్డి ,సత్యనారాయణ ,నాగరాజ్ ,పాకాల రాజు ,అల్లూరయ్య ,పూర్ణ యాదవ్ ,రాకేష్ యాదవ్ ,గురాళ్ళ సంతోష్ రెడ్డి ,లింగం ,పవన్ ,విట్టల్ ,శివ ,రమాకాంత్ రెడ్డి ,సుంకు శ్రీకాంత్ రెడ్డి ,భూపాల్ రెడ్డి ,నర్సింహ ,అనిల్ ,ప్రశాంత్ ,శ్రీధర్ రెడ్డి ,సతీష్ ,బాబు జగదీష్ ,బిఎం గౌడ్ ,గణేష్ పాల్గొన్నారు

# నిరుపేదలకు ఒక వరం ముఖ్యమంత్రి సహాయనిధి :ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







ఏ ఎస్ రావు నగర్, ఆగస్టు 7 ( వాస్తవ తెలంగాణ ):నిరుపేదలకు ఒక వరం ముఖ్యమంత్రి సహాయ నిధి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి నియోజకవర్గానికి చెందిన 189 మంది లబ్ధిదారులకు 70,50,000/- రూపాయల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేక మందికి లబ్ధి చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారు సీఎంఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ,ప్రభుదాస్ ,దేవేందర్ రెడ్డి, చేతన హరీష్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజు, గంధం నాగేశ్వర్ రావు, హనుమంత్ రెడ్డి ,ఆకుల మహేందర్ , జితేందర్ రెడ్డి,మహేష్ గౌడ్, బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, ఆగస్టు 7( వాస్తవ తెలంగాణ ) : ఏఎస్ రావు నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. దాదాపు 70 లక్షల రూపాయల చెక్కులను బుధవారం ఉప్పల్ డివిజన్ తో పాటు 9 డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల హనుమంత్ రెడ్డి, ఆకుల మహేందర్, పిల్లి నాగరాజు, మంచి కంటి రాజు వర్ధన్, మించ కృష్ణ గౌడ్, పంగ మహేందర్ రెడ్డి, కాయ హనుమంతు, రంగ భాస్కర్ గౌడ్, నవీన్ గౌడ్, శరత్ రెడ్డి, జాన్ జాంగిర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం : ఐ సి డి ఎస్ సూపర్వైజర్ వెంకటరమణ





ఉప్పల్, ఆగస్టు 7 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ సెక్టార్ నాచారం ఎర్రకుంటలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని ఐ.సి.డి. ఎస్ సూపర్ వైజర్ వెంకట రమణ పేర్కొన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని గర్భిణీలు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి తల్లిపాలలో క్యాల్షియం అధికంగా ఉంటుందని తెలియజేశారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, తప్పనిసరిగా బిడ్డలకు తల్లులు పాలు ఇవ్వాలన్నారు. ఆరు నెలల వరకు ఎలాంటి ద్రవపదార్థాలు త్రాగించవద్దని సూచించి తల్లిపాలు మాత్రమే పట్టాలని తెలిపారు. దీని వల్ల పిల్లలు చురుగ్గా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఎదుగడంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని, ఆరునెలలు నిండిన తర్వాత బిడ్డకు అనుబంధ ఆహారంతో పాటు 2 సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు సూచించారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఐ.సి.డి. ఎస్ సూపరేవైజర్ వెంకట రమణ, బస్తీదవాఖానా డాక్టర్ అనురాధ మేడమ , తల్లులు అంగనేవాడి టీచర్స్, ఏఎన్ఎం , ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే దోమల నివారణ సాధ్యం:కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, ఆగస్టు 7( వాస్తవ తెలంగాణ ): దోమల నివారణకు అందరూ బాధ్యతగా భావించాలని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇంట్లోను, ఇంటి ఆవరణంతో పాటు కాలనీలలో ఎక్కడ కూడా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. నీటి నిల్వలనే దోమలు ఆవాసాలుగా చేసుకొని జనాలకు నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. దోమ కాటుతో మలేరియా, చికెన్ గున్యా, డెంగీ, తదితర రోగాలు వస్తాయన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఉప్పల్ శాంతినగర్ లో లో బుధవారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో దోమల నివారణపై జరిగిన ర్యాలీ, అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంటామాలజిస్ట్ నరేష్ రెడ్డి, సి ఓస్ లు, ఆర్ పి లుసిబ్బంది పాల్గొన్నారు.







# లిఫ్ట్లులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకొచ్చిన పోలీసులకు కమిషనర్ అభినందన





**-లిఫ్ట్ డోర్లు తెరుచుకోక నలభై నిమిషాల పాటు ఇబ్బంది పడ్డ విద్యార్థులు**

**ఉప్పల్, ఆగస్టు 7 ( వాస్తవ తెలంగాణ):** లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను పోలీసులు బయటకు తీసుకొచ్చిన ఘటన ఉప్పల్ స్కైవాక్ వద్ద మంగళవారంనాడు జరిగింది. ఉప్పల్ రింగ్ రోడ్డు చౌరస్తాలోని స్కైవాక్ లిఫ్టులో విద్యార్థులు ఇరుక్కుపోయి దాదాపు నలభై నిమిషాల పాటు డోర్లు ఓపెన్ కాక లోపలే ఇబ్బంది పడిన ఈ ఘటనలో జ్యోతి, వాసవి, జాన్సన్ అనే ముగ్గురు విద్యార్థులు మెట్రోస్టేషన్ వైపు వెళ్లేందుకు ఉప్పల్ రింగ్ రోడ్డులోని స్కైవాక్ లిఫ్ట్ ఎక్కారు. బయటకు వెళ్లేందుకు ఎంతసేపటికీ డోర్లు ఓపెన్ కాకపోవడంతో ఆందోళన చెంది 100కు కాల్ చేశారు. సమాచారం అందిన తక్షణమే స్పందించిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు వెళ్లి లిఫ్ట్ డోర్ పగలగొట్టి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. కమిషనర్ సుధీర్ బాబు పెట్రో కార్ మరియు బ్లూ కోల్ట్స్ వంటి క్షేత్రస్థాయి విధి నిర్వహణలో మహిళా సిబ్బందికి కూడా మరింత ప్రాధాన్యత ఇస్తూ వారి శక్తియుక్తులను మరియు ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నారు. తద్వారా సామాన్య ప్రజలు, మహిళలు మరింత ధైర్యంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ ఉప్పల్ స్కైవాక్ వద్ద ఘటనలో మహిళా కానిస్టేబుళ్లు కూడా తోటి పురుష సిబ్బందితో పాటు శక్తివంచన లేకుండా శ్రమించి లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకురావడం జరిగింది. ఈ ఘటనలో సమన్వయంతో వ్యవహరించి, ఎంతో శ్రమించి విద్యార్థులను రక్షించిన కానిస్టేబుల్ ఝాన్సీ, ఇతర కానిస్టేబుళ్లను కమిషనర్ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఉప్పల్ స్టేషన్ హౌజ్ అధికారి ఎన్.ఎలక్షన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ట్రాఫిక్-1 లక్ష్మీమాధవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యువత దేశ అభివృద్ధి కి పునాది

-మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను బలి చేసుకోవద్దు
-గూడూరు ఆదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లోకనాదం

గూడూరు, వాస్తవ తెలంగాణ: యువత దేశ అభివృద్ధికి పునాది అలాంటి యువత మత్తు పదార్థాలకు పనిచేసే జీవితాలను బలి చేసుకోవద్దని గూడూరు అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లోకనాథం యువతకు సూచించారు. బుధవారం గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో యువతకు డ్రగ్స్ నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యువత మత్తు పదార్థాలకు బానిసై చెడు మార్గంలో వెళు న్నారన్నారు. యువత ఉన్నత ఆశయంతో సాంకేతికంగా అభివృద్ధి మార్గంలో పయనించాలని దేశానికి ప్రపంచానికి మార్గదర్శకులు కావాలన్నారు. యువతే కాకుండా, సెలబ్రిటీస్ లాంటివారు కూడా మత్తు పదార్థాలకు బానిసలై నేడు అనేకమంది జైలు జీవితాలు




అనుభవిస్తున్నారన్నారు. మంచి మార్గాన్ని ఎంచుకొని తల్లిదండ్రులతో పాటు దేశానికి కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఏ కోటేశ్వరరావు, నారాయణ కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల ఏవో కొండారెడ్డి,అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా రత్న పురస్కారాన్ని అందుకున్న కొడారి వెంకటేష్

వాస్తవ తెలంగాణ ప్రతినిధి భువనగిరి: అమ్మా, నాన్న మరియు అన్నయ్య" ఆశిస్సులతో ఎస్ ఎల్ పి సంస్థ అందించే "కళాకార్ మరియు సేవా రత్న పురస్కారాన్ని" భువనగిరి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, ఎల్ వి సేవా వేదిక చైర్మన్ ఎల్. వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్,ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ , శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి గార్ల చేతులమీదుగా "ఉత్తమ సామాజిక సేవా రత్న పురస్కారాన్ని" అందుకున్నారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ సేవారత్న పురస్కారం ద్వారా బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. అవార్డుల పురస్కార కార్యక్రమంలో ఎస్ ఎల్ పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఎస్ జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్ ,పంజాల వెంకట్ గౌడ్, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ఆధ్యాత్మికవేత్త డాక్టర్




వంగపల్లి అంజయ్య, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా, ఐ. వి. ఎఫ్. జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం : ఉప కమిషనర్ రాజు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి:మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో స్వచ్ఛదనం — భాగంగా ఉప కమిషనర్ జి రాజు మల్కాజ్గిరి మినీ ట్యాంక్ బండ్ నందు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు ఇందులో భాగంగా పర్యావరణాన్ని కాపాడేవి చెట్లేనని వాటి ఆవశ్యకతను చెప్పడం జరిగింది అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో మొక్కలు నాటాలని మొక్కలు నాటడం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని కొంతైనా తగ్గించవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ కాలనీవాసులు

# స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలని లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కమిషనర్ రాజు తో కలిసి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా స్వచ్ఛదనం పచ్చదనం గురించి కాలనీలో జిహెచ్ఎంసి వారు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి దయానంద్, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, ఎస్ ఫ్ ఏ శ్రీనివాస్ గౌడ్, ఎంటమాలజీ విభాగం వారు నజీర్,గురుభూషన్, బాబు,సత్యనారాయణ, సంపత్ రావు,మల్లేష్, తో పాటు మున్సిపల్

# డ్రగ్స్,గంజాయికి బానిసలై విద్యార్థులు జీవితాలు నాశనం చేసుకోవద్దు ఎస్.ఐ మల్లయ్య

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : గంజాయి,డ్రగ్స్,మత్తు పదార్థాలు,సోషల్ మీడియాకు బానిసలై అమూల్యమైన జీవితాలను బలి చేసుకోవద్దని రామన్నపేట ఎస్.ఐ పి.మల్లయ్య తెలిపారు. ఎస్.ఎఫ్.ఐ ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి,డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థుల బాధ్యత అనే అంశంపై పుట్టల ఉదయ్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఎస్.ఐ మల్లయ్య మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని,చదువుపై ఏకాగ్రత పెంచి ఉన్నత లక్ష్యాన్ని సాదించాలని అన్నారు. విద్యార్థి దశలోనే జీవితం ఎటు వైపు పోవాలో నిర్ధేశం జరుగుతుందని అన్నారు.మనం మారడంతో పాటు చుట్టు సమాజంలో ఉన్న వారిని చైతన్యం చేయాలన్నారు. ప్రస్తుతం గంజాయి ప్రభావం గ్రామాలకు విస్తరించిందని అలాంటి వ్యక్తులు మీదృష్టికి వస్తే సమాచారం అందించాలని అన్నారు.ప్రేమ పేరుతో వేదింపులకు పాల్పడితే నూతన చట్టాలు కఠినంగా మారాయని విద్యార్థులు చట్టాలపై అవగాహన చేసుకోవాలని ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన ఎస్.ఎఫ్.ఐ కృషి అభినందనీయమని అన్నారు. విద్యా సంస్థల్లోకి మారక ద్రవ్యాల రాకను అరికట్టాలి విద్యా సంస్థల్లోకి మారకాద్యవ్యాల సంస్కృతిని నియంత్రించాలని ఎస్.ఎఫ్.ఐ కేంద్ర కమిటి సభ్యురాలు మెడబోయిన మమత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు గంజాయికి బానిసలవుతున్నారు.దీనిపై ప్రభుత్వం




పకడ్బందీగా నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.విద్యార్థులను చైతన్యం చేసేందుకు ఎస్.ఎఫ్.ఐ ఇలాంటి సదస్సులు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంజీవ,ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు,మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటి సభ్యులు నాగటి ఉపేందర్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటేపాక శివ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు,గట్టు నరేష్,మేకల శివ కుమార్,గొరిగె వరలక్ష్మి,పృధ్వి,నరేష్,మేకల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల క్రీడల పై సమావేశం

ఆర్మూర్ ఆగస్టు 07, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కీ శ్రావణ్ : ఆర్మూర్ పట్టణంలోని మండల క్రీడలపై ప్రధానోపాధ్యాయుల కు పిడి, పిఈటిలకు సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఈ నెల ఆఖరు లో అర్బన్, రూరల్ క్రీడలు నిర్వహించడం కోసం నిర్ణయి0చనైనది (తేదీలు ఖరారు కాలేదు) కార్యక్రమంలో పదోన్నతి పొందిన పిడి లను, నూతనంగా మండలంకు వచ్చిన పిడి, పిఈటి లను సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో హెచ్ఎమ్స్ కవిత,రవీందర్, హరిత, నారాయణ,చేతన కుమారి, విశ్వనాథ్,జగదీష్, పిడి లు మల్లేష్ గౌడ్,



గోపి, గంగాధర్, మధు ,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట లోజాతీయ చేనేత దినోత్సవం

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భావన ఋషి పద్మశాలి సంఘం, యువజన సంఘం ఆద్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో రామన్నపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్ , రచ్చ యాదగిరి,సూరపల్లి యాదగిరి,తౌటం భిక్షపతి, పున్న యాదగిరి ,పున్న వేంకటేశం,అప్పం లక్ష్మి నర్సు , ఐటిపాముల పెద్దులు,జిల్లా వెంకటేశం , వనం అంజయ్య ,భద్రయ్య, పున్న నరసింహ , వనం పురుషోత్తం,కొంగరి జానయ్య,అంకం మురళి,తాటి భిక్షపతి,గంజి చక్రపాణి, గంజి నరసింహ, వనం నరసింహ, పున్న దామోదర్,రవ్వ సత్యనారాయణ,మిర్యాల శంకరయ్య , సత్తయ్య,వెంకటేశం , నరేష్, వనం వెంకటేశం,దూలం నరసింహ,తాటి శంకరయ్య,గంజి లక్ష్మయ్య,గుర్రం వెంకన్న , తాటి ఉపేందర్,రుద్ర వెంకటేష్,మిర్యాల గణేష్ ,రాజు చెరుపల్లి శేఖర్



,దూలం జయ ప్రకాశ్,అప్పం సత్యనారాయణ, జెల్ల శ్రీరాములు పాల్గొన్నారు.

# బిడ్డకు ముర్రుపాలు అమృతంతో సమానం



అంగన్వాడి సూపర్వైజర్ బాలమణి

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : బిడ్డకు ముర్రుపాలు అమృతంతో సమానమని అంగన్వాడి సూపర్వైజర్ బాలమణి అన్నారు.ఆగస్టు1 నుండి 7 తేదీ వరకు జరిగే తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం ఎన్నారం అంగన్వాడి సెంటర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లిపాలు పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందన్నారు. తల్లులు పాలు పట్టి విధానం పై అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు త్రాగించాలని, ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారము మొదలుపెట్టి తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ ఏ ఏ పి సి రాధారపు జంగమ్మ అంగన్వాడి సూపర్వైజర్ బాలమణి, ఏఎన్ఎం గీత అంగన్వాడీ టీచర్స్ వై ఉమాదేవి, ఎస్ వసంత, కే కవిత ఆశాలు జి స్వర్ణలత ఆర్ రేణుక ఎస్ హెచ్ జి మెంబర్స్ గర్భిణీలు, బాలింతలు

# చేపూర్ క్షత్రియ పాఠశాలలో మాదిరి ఎన్నికలు

ఆర్మూర్ ఆగస్టు 07 వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కీ శ్రావణ్:



ఆర్మూర్ పట్టణంలోని చేపూర్ క్షత్రియ స్కూల్ నందు పరిపాలనా – సంబంధమైన విద్యార్థుల క్యాబినేట్ ను ఎన్నుకోవడానికి ఎన్నికలు నిర్వహించినారు, ఈ సందర్భంగా కార్యక్రమాన్ని క్షత్రియ – విద్యా సంస్థల సెక్రెటరీ అల్జాపూర్ దేవేందర్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంబించినారు. ముఖ్య అతిథిగా క్షత్రియ విద్యా సంస్థల కొశాధికారి అల్జాపూర్ గంగాధర హజరైనారు. ప్రజాస్వామ్య పద్ధతుల ననుసరించి విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో ఓటింగ్ లో పాల్గొని తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా శ్రీ అల్జాపూర్ దేవేందర్ గారు మాట్లాడుతూ ప్రజసామ్యనికి పుట్టినిల్లు మన దేశమే అని గడచిన 77 సంవత్సరాల కాలంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నో ఎన్నికలను నిర్వహించుకున్నామని అన్నారు. మన ఎన్నికల ప్రక్రియ ప్రపంచ దేశాలకు ఆదర్శమని అన్నారు. అల్జాపూర్ గంగాధర్ మాట్లాడుతూ నేటి విద్యార్థి రేపటి పౌరులని. ఈ దేశ ఉజ్వల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలలో మీరందరు విధిగా పాల్గొని కర్తవ్యాన్ని పాటించాలని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నరసింహ స్వామి మాట్లాడుతూ భారతదేశ ఎన్నికల వ్యవస్థ ప్రపంచ దేశాలకు ఆదర్శమని శాంతియుతంగా ఎన్నికలను నిర్వహించుకున్నామని అన్నారు. ప్రజలు తమకు కావలసిన ప్రభుత్వాన్ని ఎన్నుకొనుటకై ఎన్నికలు మంచి అవకాశమని అన్నారు. ప్రజల చేత ప్రజలకొరకు పాలించే ప్రభుత్వమే ప్రతిసామ్య ప్రభుత్వమని అన్నారు. మనదేశంలో రాజరికం నకు గాని, సైనిక నియంత్రత్వమునకుగాని ఎటువంటి ఆవకాశం లేదని శ్రీస్వామిగారు అన్నారు. గత రెండు రోజులగా మన పొరుగు దేశం బంగ్లాదేశ్ లో అంతకు ముందు పాకిస్థాన్ లో జరిగిన సంఘటులను ఉదహరించారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొదించడానికి, మరియు బాధ్యతగల నాయకులుగా ప్రజాస్వామ్య పద్ధతిలో తమ విధులను నిర్వహించే లక్షణాలను, నేర్చుకునేందుకు ఈ ఎన్నికలు తోడ్పడతాయని శ్రీ స్వామి అన్నారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులుగా జ్యోత్న్న పాండే, అరుంధతి పోలింగ్ అధికారులుగా కృష్ణ, రజిత, రమ్య, రాజ్ కిరణ్, పరిశీలన అధికారులుగా శైలజ, అశోక్ లు ప్రభుత్వ సాధారణ ఎన్నికల తీరును తలపించేలా ఈ విద్యార్థి నాయకుల ఎన్నికలు నిర్వహించడం చూపరులను ఆకట్టుకోవడం విశేషం.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కి నివాళులు అర్పించిన జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి.



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు రోడ్డు ప్రమాదం లో మరణించిన కానిస్టేబుల్ దుర్గపతి పి సి. నంబర్ 1886 కుటుంబానికి ఆయన స్వగ్రామం ఫరీద్పూర్ తాండలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి .నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి దైర్యాన్నిచ్చారు. మరణ వార్త జిల్లా పోలీస్ యాంత్రాంగాన్ని కలచివేసిందని తన మరణం పట్ల జిల్లా పోలీస్ యాంత్రాంగం ప్రాగాడ సంతపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు. తన చేతుల మీదుగా అంత్యక్రియ ఖర్చులకు గాను 20,000/- రూపాయల నగదును అందజేశారు. పోలీసు సంక్షేమం విభాగం నుండి ఈ నగదును వారి కుటుంబానికి అందజేసినట్లుగా తెలియజేశారు. కానిస్టేబుల్ సతీమణి మంజుల గారిని జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఓదారుస్తూ తనకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేసినారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ లు దరించాలని కోరారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆండాళ్ తిరునక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీనివాసుడికి అద్భుత అలంకరణ



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి: ఆండాళ్ తిరునక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీనివాసుడికి అద్భుత అలంకరణ. కలియుగ దైవంగా పిలిచే శేషాచల తిరుమల నివాసుడు ఆనంద్ బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో కొలువై ఉన్నారు. నేటి బుధవారం ఆండాళ్ తిరునక్షత్రం పర్వదినము సందర్భంగా రంగ రంగ వైభవంగా అమ్మవారికి నిర్వహించిన పంచామృతాభిషేకం అనంతరం ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని చూసుకొని శ్రీవారు మురిసిపోతున్నట్టుగా భక్తులకు దేదీప్యమానంగా వెలిగిపోతు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామివారిని దర్శించుకొని ఆండాళ్ అమ్మవారికి ప్రత్యేక పూజలాలలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు, స్వామివారి అలంకార పితామహుడు ముడుంబై వెంకట రమణా చార్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి, క్లర్క్ సంద్ర సుధాకర్, ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, కొండ పాక వేణు గోపాల చార్యులు, పెద్ద ఎత్తున

# సంగారెడ్డిలో చేనేత జాతీయ దినోత్సవ ర్యాలీలో కలెక్టర్ వల్లూరు క్రాంతి.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు చేనేత దినోత్సవ ర్యాలీ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఐటిఐ వద్ద కలెక్టర్ వల్లూరు క్రాంతి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు. చేనేత కులవృత్తులు చేసేటటువంటి పనులు చీరలు పంచలు బట్టలు అన్ని విధాలుగా కార్మికులు చాలా కష్టపడుతున్నారని ఆమె తెలిపారు. వారు చేసేటటువంటి కష్టానికి ఫలితంగా చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కులవృత్తులకు కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు అధికారులు పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళకు పురుడు పోసిన పోలీసు అధికారులకు, స్థానిక మహిళలకు రాచకొండ సిపి సన్మానం

వాస్తవ తెలంగాణ న్యూస్ :శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుతున్న రాచకొండ పోలీసులు మాడ్గుల పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నెల ఐదవ తేదీన రాత్రి సమ-యంలో కుటుంబ సభ్యుల తోడు లేకుండా అత్యవసర పరిస్థితిలో ఉన్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఒక గుర్తు తెలియని నిండు గర్భిణీ మహిళ గురించి డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందుకున్న గస్తీ పోలీసులు వెంటనే ఆమె వద్దకు చేరుకొని అత్యవసర పరిస్థితుల్లో వారే ఆమెకు రక్షణగా ఉండి స్థానిక మహిళల సహాయంతో పురుడుపోసి తమ గొప్ప మనసు చాటుకున్నారు. సమాచారం అందుకున్న తక్షణమే స్పందించి వ్యక్తి ప్రాణం కాపాడిన అధికారులు ఇన్‌స్పెక్టర్ పల్సా నాగరాజు గౌడ్ మరియు సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న నిండు గర్భిణికి ఆపన్నహస్తం అందించిన పెట్రో కార్ సిబ్బంది రాజేందర్ %ూజ%-3521, సురేశ్ %ఎ+%-1906 మరియు గర్భిణి మహిళకు పురుడు పోసిన స్థానిక మహిళలైన దుబ్బాక జంగమ్మ, వరికుప్పల భారతమ్మలను కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ గారు అభినందించి ఈ రోజు రాచకొండ కమిషనరేట్ కార్యాలయం నేరడమెట్ లో సత్కరించారు. ఈ ఘటనలో స్థానిక మహిళలు దుబ్బాక జంగమ్మ, వరికుప్పల భారతమ్మలు పోలీసుల అభ్యర్ధన మేరకు సాదరంగా ముందుకు వచ్చి తమ చీరలను అడ్డు



పెట్టి సదరు గర్భిణి మహిళకు పురుడు పోయడం జరిగింది. ఆపదలో ఉన్న మహిళకు పురుడు పోయడం ద్వారా వారు తమ మానవత్వాన్ని చాటుకున్నారని, ఎంతో మందికి ప్రేరణ కల్పించారని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి మానవతావాద చర్యలతో ప్రజలకు పోలీసుల మీద నమ్మకం మరింతగా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్ మరియు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన సంగీతా ఖాందేష్

ఆర్మూర్ ఆగస్టు 07, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కీ శ్రావణ్ :ముఖ్య



మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం స్వచ్ఛదనంగా – పచ్చదనంగా ఉండాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమమును చేపట్టారు అందులో భాగంగా ఆర్మూర్ లో స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ రెండవ వార్డు కౌన్సిలర్ మరియు బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షురాలు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్ సంగీతా ఖాందేష్ మాట్లాడుతూ ఆర్మూర్ ప్రాంతమంతా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టి అందులో భాగంగా వన మహోత-్సవము అమలు చేస్తున్నారని తెలిపారు. వడ్డెర కాలనిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, మన ఇంటి సమీపములో నాటిన మొక్కలను నీళ్లు పోసి కాపాడాలని కోరారు. అదే విదంగా పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం, మున్సిపల్ అధికారులు షకీల్ వార్డు ప్రత్యేక అధికారి చక్రధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, నరేశ్, రాజారామ్, ఆర్ పి.మమత సమాఖ్య సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది సురేష్, గోపి, పోశన్న తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ప్లేట్లు వితరణ



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా ఉన్నత పాఠశాలలో పేద విద్యార్థులకు పూర్ణ సాయి ఇన్‌ఫ్రా డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం 1054 మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ప్లేట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ప్రవీణ్ ను హెచ్ఎం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకొచ్చిన పోలీసులకు కమిషనర్ అభినందన



లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను పోలీసులు బయటకు తీసుకొచ్చిన ఘటన ఉప్పల్ స్కైవాక్ వద్ద మంగళవారంనాడు జరిగింది. ఉప్పల్ రింగ్ రోడ్డు చౌరస్తాలోని స్కైవాక్ లిఫ్టులో విద్యార్థులు ఇరుక్కుపోయి దాదాపు నలభై నిమిషాల పాటు డోర్లు ఓపెన్ కాక లోపలే ఇబ్బంది పడిన ఈ ఘటనలో జ్యోతి, వాసవి, జాన్సన్ అనే ముగ్గురు విద్యార్థులు మెట్రోస్టేషన్ వైపు వెళ్లేందుకు ఉప్పల్ రింగ్ రోడ్డులోని స్కైవాక్ లిఫ్ట్ ఎక్కారు. బయటకు వెళ్లేందుకు ఎంతసేపటికీ డోర్లు ఓపెన్ కాకపోవడంతో ఆందోళన చెంది 100కు కాల్ చేశారు. సమాచారం అందిన తక్షణమే స్పందించిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు వెళ్లి లిఫ్ట్ డోర్ పగలగొట్టి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ పెట్రో కార్ మరియు బ్లూ కోల్ట్స్ వంటి క్షేత్రస్థాయి విధి నిర్వహణలో మహిళా సిబ్బందికి కూడా మరింత ప్రాధాన్యత ఇస్తూ వారి శక్తియుక్తులను మరియు ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నారు. తద్వారా సామాన్య ప్రజలు, మహిళలు మరింత ధైర్యంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ ఉప్పల్ స్కైవాక్ వద్ద ఘటనలో మహిళా కానిస్టేబుళ్లు కూడా తోటి పురుష సిబ్బందితో పాటు శక్తివంచన లేకుండా శ్రమించి లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకురావడం జరిగింది. ఈ ఘటనలో సమన్వయంతో వ్యవహరించి, ఎంతో శ్రమించి విద్యార్థులను రక్షించిన కానిస్టేబుల్ ఝాన్సీ మరియు ఇతర కానిస్టేబుళ్లను కమిషనర్ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఉప్పల్ స్టేషన్ హౌజ్ అధికారి ఎలక్షన్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ట్రాఫిక్-1 లక్ష్మీమాధవి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టీఎస్.జే.యు.రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పావుశెట్టి శ్రీనివాస్ నియామకం

ములుగు ప్రతినిధి శ్యామ్ : ఎన్.యూ.జే(ఐ) అనుబంధం తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ యూనియన్ (టి.ఎస్.జే.యూ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా భూపాలపల్లికి చెందిన స్టాఫ్ రిపోర్టర్ పావుశెట్టి శ్రీనివాస్ ను నియమిస్తూ టి.ఎస్. జే.యూ రాష్ట్ర అధ్యక్షులు మేరుగు చంద్రమోహన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జర్నలిజానికి చేసిన విశేషమైన కృషికి,వృత్తి విలువలు,సూత్రాలను నిలబెట్టడంలో అచంచలమైన నిబద్ధతకు గుర్తింపుగా ఈ పదవి బాధ్యత్తులు అప్పగిస్తున్నట్లు వారు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా పావుశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తన పై నమ్మకం తో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించినందుకు ఎన్.యు.జె (ఐ )జాతీయ ఉపాధ్యక్షులు నారగాని పురుషోత్తం,%ూజీఖ% రాష్ట్ర అధ్యక్షులు మె-రుగు చంద్రమోహన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు అలాగే తన నియామకానికి సహకరించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ఉపాధ్యక్షులు నాగపురి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి జల్ది రమేష్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఉదయ్,రాష్ట్ర నాయకులు సత్యం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని,తెలంగాణలోని



జర్నలిస్టులందరికీ మద్దతు ఇచ్చే టీ.ఎస్.జే.యు సంఘాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తానని పావుశెట్టి శ్రీనివాస్ ప్రకటనలో పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కలిసిన ప్రజలు, పలు సంక్షేమ సంఘాల నాయకులు.

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి దుర్గారావు :ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవతీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలు బస్తీలు, కాలనీల నుండి వచ్చిన ప్రజల నుండి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వినతులు స్వీకరించారు. అందరి సమస్యలు పరిష్కరిస్తానని మాజీ ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించారు. బాచుపల్లి లోని పూజిత ఎంక్లేవ్ కాలనీ అసోసియేషన్ కమిటీ నూతనంగా ఎన్నుకోబడిన సందర్భంగా కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి, కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దానికి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించారు. పిపి నగర్ కు చెందిన పలువురు మహిళలు కాలనికి మహిళా భవనాన్ని, కమ్యూనిటీ హాల్ ని కేటాయించాలని మాజీ



ఎమ్మెల్యే కి వినతి పత్రాన్ని అందజేశారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

కూకట్ పల్లి ఆగస్టు 07 (వాస్తవ తెలంగాణ ) : విద్యార్థులకు



నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాలలో రన్నించేలా కృషి చేయాలిని మియాపూర్ ప్రభుత్వ పాఠశాలలో యలమంచి ఉదయ్ కిరణ్ యువసేన ట్రస్ట్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ తో కలసి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నాన్యమైన విద్యుత్ తో పాటు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని భవిష్యత్తుకు బంగారు బాట వేస్తూ రాణించాలని కోరారు. యలమంచి ఉదయ్ కిరణ్ యువసేన ట్రస్ట్ సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో జి. హెచ్.ఎం.సి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు, కృష్ణ గౌడ్, తిరుపతి,తాండ్ర రామచందర్, శ్రీకాంత్,రవి కుమార్,రవిపాటి వెంకటేశ్వరలు, ఆలపాటి శివాజీ రావు, రవి, సత్యం, శరత్, వినయ్, వంశీ, ప్రవీణ్, శేఖర్, సాయి, వాసు, వినోద్, నాని, చిరంజీవి, బాబ్జి, శ్రీనివాస్, విజయ్, సుదర్శన్, సత్యనారాయణ, ప్రసాద్, అనిల్, లోకేష్, పద్మిని, రాంబాబు, సురేష్, నవీన్, శ్రీకాంత్, గణేష్, రాజశేఖర్, బాబు, భాస్కర్, ముఖేష్, ప్రదన ఉపాధ్యాయురాలు శ్రీమతి.వస్తుందర, యూసుఫ్,మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు..

# శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో ఆలయ కమిటీ వారు నిర్వహించిన శ్రావణమాస బోనాల ఉత్సవాలకు విచ్చేసిన కె.యం.ప్రతాప్



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం128 – చింతల్ డివిజన్ పరిధిలోని చింతల్ లో, శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో ఆలయ కమిటీ వారు నిర్వహించిన శ్రావణమాస బోనాల ఉత్సవాలకు వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు చీరలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, శ్రీ నల్ల పోచమ్మ తల్లి ప్రజలందరిని చల్లగా చూడాలని,సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నక్క ప్రకాష్, ఉపాధ్యక్షులు ఏనుగుల బాలకృష్ణ,శాతూర్ మహేష్, ప్రధాన కార్యదర్శి పోతురాజు మహేందర్ కుమార్, కోశాధికారి ఊరడి మల్లికార్జున్, కార్యదర్శి కారింగుల నటరాజ్, సంయుక్త కార్యదర్శి నూనె సుధాకర్, ఉరడి వెంకటేష్,ఏనుగుల మధుబాబు,ఏనుగుల సతీష్, కార్యనిర్వాహక కార్యదర్శులు అల్లం ప్రకాష్,నూనె నరసింహ, ఏనుగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు చెట్టు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి ఎమ్మెల్యే



కూకట్ పల్లి ఆగస్టు 07 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి రామాలయం ప్రాంగణంలో "స్వచ్ఛదనం – పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తులసి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని, ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజా, మాధవరం రంగారావు, చిన్న తులసి తదితరులు పాల్గొన్నారు

# వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి




పట్టణ కేంద్రంలో బుధవారం రోజు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా పట్టణ కేంద్రంలో నర్సరీ ప్రారంభించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు వర్షపు నీటి కాలువలు మరియు మురుకునీటి కాలువలలో పూడిక తీయించడం. నీటి స్తబ్దతకు గురయ్యే లోతట్టు ప్రాంతాల్లో మట్టినింపడం ఓవర్ హెడ్ ట్యాంకులు హెడ్ పంపులో దగ్గర రెచ్చిపోయిన నీటిని తొలగించి మరియు ప్రభుత్వ స్థలాలు ప్రజా స్థలాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ అంజన్ కుమార్, మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై దాడిని ఖండిస్తూ సంగారెడ్డిలో నిరసన.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.



జనగామలో న్యాయవాదులు అమృత రావు, కవితలపై జరిగిన దాడిని ఖండిస్తూ దాడి చేసిన సీఐ, ఎస్సై మరియు పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేయాలని సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బుధవారం రోడ్డుపై బైఠాయించి నిరాశన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన అంటున్నారు గానీ ప్రజలకు ఎలాంటి పాలన అందిస్తున్నారని వారు డిమాండ్ చేశారు న్యాయవాదులపైనే దాడీలు చేస్తుంటే ఇక ప్రజలపై ఇలాంటి దాడులు చేస్తారో తెలుసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐఎస్ఐ లను పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేయని యెడల భారీ ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కోర్టు ముందు ఆందోళన చేపట్టారు.

# నర్సారెడ్డి భూపతి రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేసిన బాచుపల్లి మాజీ సర్పంచ్ కౌన్సిలర్ ఆగం పాండు



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు :బాచుపల్లి గ్రామ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని ఆహ్వానించిన బాచుపల్లి మాజీ సర్పంచ్, కౌన్సిలర్ ఆగం పాండు మరియు ఆలయ కమిటీ సభ్యులు.

# దళిత మహిళపై దాడి

**సిఐ రామిరెడ్డి చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్న కాశపాగా ఇమ్మయ్య**



చోట కుర్,వాస్తవ తెలంగాణ,కృష్ణ కాంత్: షాద్ నగర్ దళిత మహిళ పై సిఐ రామిరెడ్డి చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం జిల్లా ఎస్టీ ఎస్సీ అట్రాసిటీ అండ్ విజిలెన్సీ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య అన్నారు ఇంత దారుణమైన నికృష్టమైన ఘోరమైన థర్డ్ డిగ్రీ ఉపయోగించి శిక్షించడం ఈ చర్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిఐ రామిరెడ్డిని వెంటనే విధుల నుండి తొలగించాలని ఈ చర్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరిని సర్వీసు నుండి పూర్తిగా తొలగించాలని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి, రామిరెడ్డి పై మర్డర్ కేస్ నమోదు చేయాలి ఈ చర్యకు ప్రభుత్వ తప్పిదమే కాబట్టి బాధితురాలు అయిన స-ునీతకు 50 లక్షల న ష్ట ప రి హా ర ం చెల్లించాలని మరల ఏ ప్రాంతంలో కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు అన్నారు అలా చేయడం జరుగని లేనియెడల రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి దళితుల పక్షాన పోరాటం చేస్తామని అయన ఒక ప్రకటనలో పెర్కొన్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ కు ఆహ్వాన పత్రిక అందజేసిన గిరిజన సంఘాల నాయకులు



చోట కుర్,వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి: ఈ నెల 9న సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగే అంతర్జాతీయ గిరిజన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని ఆహ్వానించిన గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పూల్ సింగ్ నాయక్ య-ువజన సంఘల సమితి జిల్లా అధ్యక్షులు బ్రమ్మనంద రెడ్డి జిల్లా నాయకులు దినేష్ నాయక్ బాబులాల్ నాయక్ , శ్రీనివాస్ లు ఉ న్నారు

# గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతిని ధి ఆంజనేయులు :బుధవారం ఆగస్టు 8 వ తేదీన గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ఒకరోజు సమ్మె రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మెదక్ జిల్లాలో ఉన్న అన్ని మండలాల లో ఒక రోజు సమ్మె నిర్వహించాలని సిఐ టు కోశాధికారి కడారి నర్సమ్మ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అధికారం లోకి వచ్చాక తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు.వర్షాకాలం అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ పంచాయతీ కార్మికుల కోసం ప్రభుత్వం ఏమి చర్చించకుండా నే ముగించుందన్నారు.రేపు గ్రామ పంచాయతీ కార్మికుల కు ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లించాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఒక రోజు సమ్మె ఆగస్టు 8 న నిర్వహించే రాష్ట్ర పిలుపులో భాగంగా మెదక్ జిల్లాలో జిల్లాలోని అన్ని మండలాల లో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఘనంగా టీయుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :టి యు టి ఎఫ్ 14వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శంకర్ పల్లి మండల వనరుల



కేంద్రంలో టి యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రఘునందన్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేయడమే తమ లక్ష్యం అని ఆయన తెలియజేశారు. తమ విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకొని, ప్రమోషన్స్, ట్రాన్స్ఫర్స్, నిర్వహించిన%శీ%దుకు, పాఠశాలలకు స్కావెంజర్ లను నియమించినందుకు ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. టి యు టి ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మునీర్ పాషా రాష్ట్ర ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలుచేయాలనీ డిమాండ్ చేశారు. వేరే జిల్లాల నుంచి రంగారెడ్డి జిల్లాకు సపోజ్, ఇతర కారణాలతో నిబంధనలకు విరుద్ధంగా వచ్చే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టి యు టి ఎఫ్ శంకర్ పల్లి మండల కార్యదర్శులు సుదర్శన్, శ్రీనివాస్ చారి, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి శివానందం, ఉ పాధ్యాయులు అంజయ్య, శ్రీనివాస్ రాజు, బి దేవేందర్ రెడ్డి, నారాయణ, వెంకటేశ్వరరావు, నరేందర్ రెడ్డి, శంకరయ్య, జగదీశ్వర్, మోహన్ రెడ్డి, వరప్రసాద్, మాధవి, జ్యోతిర్మయి, పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి

గర్భిణీలు పౌష్టికహారం తింటే పిల్లలు ఆరోగ్యంగా పుడుతారు
ఐ సి డి ఎస్ సూపర్వైజర్ మాధవి
వాస్తవ .తెలంగాణ న్యూస్ .మెదక్ ప్రతినిధి .ఆంజనేయులు



తల్లిపాలు బిడ్డకు అ వ్మృ త ం లా ం టి వ ని పుట్టినబిడ్డకు వెంటనే ముర్రుపాలు తాగించాలని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ మాధవి అన్నారు. బుధవారం రాచపల్లి గ్రామంలోని అంగన్వాడి లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మాధవి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఆగస్టు మొదటి వారమంతా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గర్భిణీలు ప్రతినెలా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.మంచి పౌష్టికహారం తీసుకుంటే ప్రసవం సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా పుడుతాడన్నారు.బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని పిల్లలకు రోగ నిరోధకశక్తినిస్తాయని తెలిపారు.ప్రభుత్వ హాస్పిటల్స్ లోనే ప్రసవం చేసుకోవాలని, ప్రయివేట్ హాస్పిటల్స్ కు పోయి డబ్బులు ఖర్చు చేసుకోవద్దన్నారు.ఈ సందర్బంగా. తల్లులకు, గర్భిణీలకు తల్లిపాల ప్రాము ఖ్యత, జాగ్రత్తలను వివరించారు.అనంతరం గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సంధ్యారాణి శ్రీ వాణి వెంకటలక్ష్మి ఆశ వర్కర్లు ..లతో పాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి డిసిసిబి బ్యాంకులో పంట రుణాల పంపిణీ కార్యక్రమం



వెల్దుర్తి వాస్తవ తెలంగాణ న్యూస్ ఆగస్టు7: వెల్దుర్తి మండలంలోని డిసిసిబి బ్యాంకులో పంట రుణాల పంపిణీ కార్యక్రమంలో డిసిసిబి ఏజీఎం రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మెదక్ ఉమ్మడి జిల్లాలో 25812 మంది రైతులకు రెండు విడతల్లో కలిపి పంట రుణమాఫీ జరిగిందని చెప్పారు. రెండు విడతల్లో రూ-పాయలు 125.65 కోట్లు మాఫీ జరిగిందన్నారు. వెల్దుర్తి బ్రాంచ్ లో 949 మందికి రెండు విడుదల్లో కలిపి రూ. 3.76 కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. ఇప్పటివరకు రుణమాఫీ జరిగిన 209 మందికి రూ. 1.38 కోట్లు పంట రుణాలను మళ్లీ పంపించేశామన్నారు. డిసిసిబి బ్యాంకులో అసైన్మెంట్ భూములు ఉన్న రైతులకు కేవలం పంట రుణాలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక రైతుకు రూ.1.59 లక్షల వరకు మాత్రమే రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు. అసైన్మెంట్ భూములు ఉన్న రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ రాయించుకొని మాత్రమే రుణం ఇస్తామని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ తిరుమల అనంతరెడ్డి, డిసిసిబి వెల్దుర్తి బ్రాంచ్ మేనేజర్ రవీందర్, వెల్దుర్తి పిఎసిఎస్ సీఈవో సిద్దయ్య, వెల్దుర్తి పిఎసిఎస్ డైరెక్టర్లు రమేష్ చందర్, హనుమంతరావు, వెంకట్ రెడ్డి, అశోక్ రెడ్డి, కిష్టా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా సదాశివపేట లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలసి కలెక్టర్ వల్లూరు క్రాంతి మధ్యాహ్నం భోజనాన్ని చేశారు. ప్రతిరోజు భోజనం ఎలా ఉ ంటుందంటూ బాలికలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు మెరుగైన బోధన మెరుగైన భోజనం మెరుగైన వసతులు మెరుగైనటువంటి ఆటలు క్రీడలు అందించాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అన్ని విధాల హాస్టళ్లకు అవసరమైనటువంటి వస్తువులను ఇచ్చినప్పటికీ కొన్ని పాఠశాలల్లో భోజనం సరిగా పెట్టలేదని వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో ఆమె ఆకస్మికంగా తనిఖీలు చేయడం వచ్చిందని తెలిపారు. మంచి పోషక విలువలు కలిగిన భోజనాన్ని అందించి విద్యార్థులకు మంచి బోధన బాలికలకు మంచి బాత్రూంలో వంటి మెరుగైన సదుపాయాలు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి 07 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి మున్సిపల్ / శేర్లింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, దోమల నిర్వహణకు చర్యలు తీసుంటామని, చెరువులను సంరక్షణ కార్యక్రమలు, నాలల క్లినింగ్, వన మహోత్సవం వంటి కార్యక్రమాలు చెప్పటి కాలనీ లను సుందర శోభిత వనంలుగా తీర్చిదిదిద్దుతాం అన్నారు. మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని,అడవుల శాతం పెంచే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి-వాటిని కాపాడాలిఅని, ,కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గూర్చి ప్రతి ఒక్కరికి తెలుసునని కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలిని , మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులు డిసి కృష్ణయ్య ఏ ఈ శ్రావణి, ఏ ఎం ఓ హెచ్ మమత , ఇరిగేషన్ ఏ ఈ విశ్వం, ఎంటమాలజి సూపర్ వైజర్ నర్సింహ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రావి ఆకుపై దారం చరక.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణానికి చెందిన దిలీప్ ఆర్టిస్ట్ రావి ఆకుపై చేనేత చరకను వేసి బలే అనిపించుకున్నారు. తన ఒంట్లోని నరాలను దారాలుగా చేసి, తన చెమటను రంగులుగా మార్చి చీరలుగా మలిచేది చేనేత కళాకారులు. పోగును వస్త్రంగా, మనిషి మానాన్ని కాపాడే చేనేత కులవృత్తి. ఈ వృత్తి పునర్ వైభవం సాధించాలని బీ పార్టీ గుండు శివకుమార్ ఆకర్షించారు ఎన్ని ప్రభుత్వాలు మారినా చేనేత కార్మికుల రాతలు మాత్రం మారడం లేదని గుండు శివకుమార్ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రావి ఆగిపోయి రాట్నం చర్కా చిత్రాన్ని ఒదిగించి చేతనాలకు శు భాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పనులు చేస్తున్న చేనేత కార్మికులకు పూర్తి వైభవం కులవృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం సేవలు అందించాలని ఆయన కోరారు. మన అస్తిత్వానికి అసలైన గుర్తింపునిచ్చే చేనేత వస్త్రాలను దరిద్దాం, చేనేతరంగా పరిరక్షణ కోసం జాతీయ చేనేత దినోత్సవం స్ఫూర్తితో నూతనకు మరింత ప్రోత్సవాన్ని అందిద్దాం ముందుకు వెళ్దాం.

# వినియోగదారుల హక్కుల పై విద్యార్థులకు అవగాహన సదస్సు.





సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లాలో వినియోగదారులకు ఉన్న హక్కులపై అవగాహన ఉండాలని డిసిఐసి అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ అన్నారు. సంగారెడ్డి పట్టణ శివారులోని సరస్వతి శిశు మందిరం పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మార్కెట్లో ఏ వస్తువు కొన్న బిల్లు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు విద్యార్థి దశ నుండి వినియోగం అంటే ఏంది వినియోగంలో ఉన్న హక్కులపై అవగాహన ఎలా ఉంటుంది అనేది పాఠశాల నుండి నేర్చుకోవాలని కూన వేణుగోపాలకృష్ణ అన్నారు. విద్యార్థి దశలో హక్కులపై చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే విద్యార్థులు ముందుకు సాగుతారని ఆయన కొనియాడారు, అమ్మ నాన్నలతో షాపింగ్కు వెళ్లిన ఏ వస్తువులు ఉన్న బిల్లులను తీసుకోవాలని అమ్మానాన్నలకు విద్యార్థి దశ నుండి వారు సూచించాలి. ఈ సమావేశంలో తూనికలు కొలతల శాఖ అధికారులు బాలరాజు, బాలప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహ గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం షాప్ లో పర్మిట్ రూములకు మించి సిట్టింగ్ ఏర్పాటుపై చర్యలు తీసుకోండి



కూకట్ పల్లి ఆగస్టు 07 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి మద్యం షాపులో పర్మిట్ రూంలోకి మించి సిట్టింగ్ ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని బుధవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ బాలనగర్ ఎక్సైజ్ సీఐ వేణు కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. మద్యం షాపుల్లో జరుగుతున్న అవకతవకలపై గత ప్రభుత్వం వైన్ షాపులకు పది బై పది పర్మిట్ రూమ్ లకు అనుమతి ఇచ్చింది అందులో ఎటువంటి కుర్చీలు టేబుల్ గాని ఉండకూడదు అని జీవో ఉండగా రూల్స్ కి విరుద్ధంగా వైన్ షాపులు అవకతవకలకు పాల్పడుతున్న గత ప్రభుత్వం పట్టించుకోలేదు, ఈ యొక్క మద్యం షాపుల్లో సిట్టింగ్ ఏర్పాట్లపై ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారు అని ట్రాఫిక్ సమస్యలు మరియు లా %ఽ% ఆర్డర్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది, ఇకనైనా మద్యం షాప్ ల లో జరుగుతున్న అవకతవకలపై వెంటనే చర్యలు తీసుకోవాలని మద్యం షాపుల్లో ఉన్న పరిమితికి మించి ఉన్న సిట్టింగ్ ఏర్పాట్లు తీసివేయాలి అని కోరారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎఎస్**

ములుగు ప్రతినిధి శ్యామ్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు బుదవారం ములుగులోని బండారుపల్లి రోడ్డు,కృష్ణ కాలనిలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడవరోజు చేపట్టిన సైడ్ డ్రైనేజ్ క్లీన్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస ఆకస్మిక తనిఖి చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో గల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామాలలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టినదని తెలిపారు మూడవ రోజు చేపట్టాల్సిన మురుగుకాల్వలు పూడిక తీయుట,వర్షపు,మురుగు నీరు నిల్వ ఉ ండకుండా డ్రైనేజీల్లోకి మళ్లించుట,లోతట్టు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టుట,గుంతలు పడిన రహదారులను గుర్తించి గుంతలను పూడ్చే పనులు చేపట్టుట,త్రాగునీటి చేతిపంపులు వద్ద మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టుట జరుగుతుందని ఆయన తెలిపారు నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకునే విధంగా రోజు వారి కార్యచరణ ప్రకారం అధికారులు అన్ని మండలాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం కేవలం 5రోజుల పాటు కాకుండా నిరంతరం కొనసాగే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ,ప్రజలు అందరూ సమిష్టిగా బాధ్యతతో పని చేసినప్పుడు ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు ప్రజలు కూడా సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓరహిమొద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, తదితరులు పాల్గొన్నారు.



# కుంటలను తలపిస్తున్న తూప్రాన్ 11 వ వర్డు రోడ్డు.

అభివృద్ధికి ఆమడ దూరంలో 11 వ వర్డు.
తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :
తూప్రాన్ మున్సిపల్ పరిధిలోనీ 11వ వార్డు పడాల పల్లికి వచ్చే దారిలో డివైడర్ ఇరువైపులా కాస్త వర్షం పడితే చాలు రోడ్డు అంత బురదమయంగా మారిపోతుంది గుంతలతో కూడిన రోడ్డు మరీ అధ్వానంగా తయారైంది తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని వార్డు నాయకులతో 11వ వర్డు కౌన్సిలర్ అందజేయడం జరిగింది. మరియు ఊరిలో కొత్తగా వేసిన సిసి రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు 8 నెలల క్రితం కౌన్సిల్ తీర్మానం చేయగా నేటికి మోక్షంలేదు గత కొన్ని రోజుల కిందట వీధి దీపాల కోసం వేసిన కరెంటు పోల్స్ కు ఇప్పటివరకు లైట్స్ బిగించడం లేదు, ఊరికి వెళ్లే దారిలో టవేరా వెంచర్ లో వేసిన బటర్ఫ్లై లైట్లు సిద్ధంగా ఉన్న లైట్లను అమర్చిన నాధుడే కరువయ్యాడు, యువతకు వృద్ధులకు శారీరక దృక్పథం కోసం ప్రోసిడింగ్ లో వచ్చిన ఓపెన్ జిమ్ ఇప్పటివరకు అధికారుల నిర్లక్ష్యంతో పట్టించు కోవడంలేదని సంబంధిత వార్డు కౌన్సిలర్ మీడియాతో వాపోయారు. మరియు గ్రామంలో వీధి కుక్కల బెడదా ఎక్కువగా ఉన్నదని వినతి పత్రంలో



కోరనైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బొంది అరుణవెంకట్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ ప్రెసిడెంట్ లంబ రాజు యాదవ్, కానుకుంట సుదర్శన్, రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో ఏడు నెలలు ఒక్క 1. 77,395 కేసులు

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి ఉమ్మడి జిల్లాలో యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పోలీసులు పదేపదే హెచ్చరిస్తున్న వారిలో మార్పు రావడం లేదు, అతివేగం, మద్యం మత్తులో డ్రైవ్ చేస్తూ ప్రమాదాలకు గురై భార్య పిల్లలు, తల్లిదండ్రులను అనాధలు చేస్తున్నారు. యువతకు ఉండవలసిన లక్షణాలు ఏమిటంటే మంచిగా చదువుకొని కుటుంబంలో ఉన్నటువంటి ఆర్థిక ఇబ్బందులను తెలుసుకొని కాలేజీలకు వెళుతూ బైకులు ఉన్నప్పటికీ జాగ్రత్తగా నడపడం యువతులు యువకులు మద్యం మత్తుకు దూరంగా ఉండాలి మద్యానికి బానిసలు కాకుండా తల్లిదండ్రులకు మేలు చేసే విధంగా ఉండాలని తల్లిదండ్రుల కీడు చేసే విధంగా ఉండకూడదు అని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలో ఓన్లీ సంగారెడ్డి జిల్లా అని ఏడు నెలల్లో ఒక్క 1,77,395 కేసులు నమోదు కాగా, రూ. 4.79 కోట్ల జరిమానాలు వసూలు చేయడం గమనర్వం. ఇందులో విఠౌట్ హెల్మెట్ కేసులు అత్యధికంగా 57. 381 ఉన్నాయి.



విద్యార్థులు ఎక్కడ ఇల్లాలనుకున్న హెల్మెట్ లేకుండా వెళ్లకూడదు అలాగే విఠౌట్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదు అని నిబంధన పెట్టిన యువత మర్చిపోతున్నారనేది మార్పు ఎలా వస్తుందనేది సమస్యత్మకంగా ఉందని తెలిపారు.

# సామాజిక సేవలో ఎన్ సి సి విద్యార్థులు ముందుండాలి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.



సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతనంబిపచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎన్సిసి అధికారి నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు అందరూ పాఠశాల ఆవరణలోని పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి మాట్లాడుతూ, విద్యార్థులు సామాజిక సేవలో ముందుండాలని తెలిపారు. సామాజిక సేవలు అంటే ఎన్ సిసి విభాగంలో పనిచేస్తున్నటువంటి విద్యార్థులు ముందుండి ధైర్యంగా కష్టపడే ఆలోచన ఉండాలని ఆమె తెలిపారు. ఎన్సిసి అధికారి నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు కష్టపడే పూడితత్వం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా ముందుకు సాగే పనిలో ముందుంటారని ఎన్ సి సి విద్యార్థులు ధైర్యంగా మార్చిపోస్టు చేస్తూ కవతులు చేస్తూ ధైర్యంగా ముందుకు వస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తూర్పు జయప్రకాశ్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో చరిత్ర

సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట సృష్టించదగ్గ వ్యక్తులు బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్



న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ న్యూఢిల్లీ, ప్రధానమంత్రి కార్యాలయం నుండి స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చడం కోసం భారతదేశ ప్రధానమంత్రి గారి ఓ.ఎస్.డి ని కలిసి తెలంగాణ రాష్ట్రంలో ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ వెంమోరియల్ ట్రస్ట్ అభివృద్ధి పనులకు 108 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రక్షణ కవచంలగా పనిచేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి హెల్త్ అండ్ మెడికల్ క్యాబినెట్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఈ ఐదేళ్ల పరిపాలనలో చరిత్ర గుర్తించదగ్గ విధంగా స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచుతారని అదేవిధంగా దేశభక్తి భావంతో మెదులుతున్న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , కేంద్ర హెూమ్ మినిస్టర్ అమిత్ షా మరియు లోక్సభ స్పీకర్ ఓం బిర్లా తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన చొరవ తీసుకొని స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చుటకు ముందుండి తెలంగాణ ప్రజలు కోరుకున్న బంగారు తెలంగాణ అభివృద్ధి సాధించుటలో భాగంగా ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆశయాలకు అండగా ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శ రాష్ట్రంగా ఉండే విధంగా సహాయ సహకారాలను అందిస్తారని తెలియజేశారు. ఇట్టి తరుణంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలు స్వాతంత్ర సమరయోధులు కన్న కలలను నెరవేర్చుటకు అందరూ పేరుపేరునా భాగస్వాములై సహకరించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో ప్రతి ఒక్క ఎమ్మెల్యేను మరియు ఎంపీ ని ప్రత్యేకంగా కలిసి స్వాతంత్ర సమరయోధుల ఆశయాలకు ఏ విధంగా తోడ్పడుతున్నారో త్వరలోనే ఎప్పటికప్పుడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఈ యొక్క ప్రజాక్షేత్రానికి తెలియజేస్తామని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఆశ్రయించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.శివకుమార్, బీసీ రక్షక్దళ్ చైర్మన్ ఎం ఉదయ్ కుమార్, మరియు స్వాతంత్ర సమరయోధుడి ఆశయాల కోసం పోరాడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు అధిక సంఖ్యలో న్యూఢిల్లీ ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఆశ్రయించారు.

# పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: యువకుల సమస్యల పరిష్కారం కోసం డివైఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందిడివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ పిలుపు కొండాపూర్ మండల కేంద్రంలో డివైఎఫ్ఐ సంఘంలో యువకుల చేరడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ లో చేరుతున్న యువతకు కండువా కప్పి సంఘంలోకి సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ కొండాపూర్ మండలంలోని పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు డివైఎఫ్ఐ యువజన సంఘం యువతీ యువకుల విద్యార్థుల సమస్యల పైన జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు డివైఎఫ్ఐ చేసే కార్యక్రమాలకు యువత ఆకర్షితులై సంఘంలో చేరడం జరగడం మంచి పరిణామమని అన్నారు ఈ కొండాపూర్ మండలంలో యువత ఉద్యోగుల కోసం విద్యార్థుల సమస్యల కోసం డివైఫై సంఘం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుందని అన్నారు కొండాపూర్ మండలంలో అనేకమైన పరిశ్రమలు ఉన్నాయని వాటిలో ఈ ప్రాంతానికి సంబంధించిన యువకులను ఉద్యోగాల్లో నియమించుకోకుండా వేరే రాష్ట్రాలకు ప్రాంతాలకు చెందిన వ్యక్తులను ఉద్యోగాలు నియమించుకోవడం సరైనది కాదని అన్నారు ఇక్కడ వనరులను భూములను పరిశ్రమల కోసం త్యాగం చేసిన కుటుంబాల యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా అన్యాయం చేయడం కరెక్ట్ కాదని




అన్నారు వెంటనే సంబంధిత అధికారులు ఈ ప్రాంతంలో నడుస్తున్నటువంటి పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించడం కోసం కృషి చేయాలని ప్రభుత్వాధికారులను డిమాండ్ చేశారు లేకుంటే పెద్ద ఎత్తున ఆయా పరిశ్రమల ముందు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ ఈ సందర్భంగా డివైఎఫ్ఐ లో ఎండి మోహిన్ పాషా సురేందర్ ఎండి ఆబిద్ అలీ రాజు శ్రీశైలం ఎల్లేష్ కుమార్ ప్రమోద్ డివైఎఫ్ఐ సంఘంలో చేరడం జరిగింది ఈ కార్యక్రమానికి రైతు సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది

# సదాశివపేట పట్టణంలో 8.వ వార్డు మురికి కాలువల పరిస్థితి రోడ్లు ధ్వంసమైన పరిస్థితిని పట్టించుకునే అధికారులే లేరా.

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ : పట్టణంలో ని 8.వ.వార్డు హనుమాన్ నగర్ కాలనీలో రోడ్లు మురికి కాలువలు విధి దీపాలు ఏర్పాట్లు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ముందు ధర్నా అనంతరం మున్సిపల్ కమిష్ నర్ ఉమాదేవి ని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పి వినోద మాట్లాడుతూ 8.వ వార్డు కాలనీ ఏర్పడి దాదాపు 20 ఏళ్లు కావస్తున్న అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు ఎన్ని పాలక పక్షాలు మారిన ఆ కాలనీ ఎందుకో మరి అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలోనే ఉంది చినుకు పడతే చాలు రోడ్లన్నీ చిత్తడి అయిపోతాయి దానికి తోడు మురికి నీళ్లు చేరి రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారుతుంది ఈ కాలనీలో ప్రయాణించాలన్న రాకపోకలు చేయాలన్న ప్రాణం అర చేత పెట్టుకొని పోవాల్సిందే ఎక్కడ గుంత ఉందో ఎక్కడ ఏమి వుందో ఎవ్వరికి ఏమీ అర్థం కాని దుస్తితి అందుకే మున్సిపల్ పాలక వర్గానికి కోరేది ఒకటి అన్ని విధాలుగా అభివృద్ధికి దూరం ఉన్న హనుమాన్ నగర్ కాలనీ లో కనీసం మొరం కంకర మట్టి పోయించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా




చూడాలని అలాగే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మురికి కాలువ ఏర్పాటు చేయాలని పాలక పక్షానికి సి పి ఐ డిమాండ్ చేస్తూ%శీ%ది. ఈ విషయం పై కమిషనర్ ని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఏం తాజుద్దీన్ షఫీ ఉమేష్ ఫయాజ్ దుర్గయ్య పోచయ్య షెహా నాజ్ బేగం కుర్షిద్ బేగం ప్రజలు పాల్గొన్నారు

# చేనేత పరిశ్రమకు తోడ్పాటును అందిద్దాం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జాతీయ చేనేత ను దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జగదీశ్వర్ తెలిపినారు. పూర్వకాలము నుండి భారత దేశము చేనేత పరిశ్రమ కి ప్రపంచ ప్రసిద్ధిగాంచినదని ,ఆ కాల మునాడే ఈజిప్ట్ , వంటి దేశాలకి భారత దేశము నుండి వస్త్రాలు ఎగుమతి అయ్యేవని, అట్టి చేనేత పరిశ్రమ ప్రస్తుతము ప్రమాద స్థితిని ఎదుర్కోవడము ఆందోళనకరమని తెలిపినారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో విదేశీ వస్త్ర బహిష్కరణ చేసి స్వదేశీ వస్త్రాలకు ప్రాధాన్యతను ఇచ్చినప్పుడు చేనేత పరిశ్రమ ప్రధాన భూమికను పోషించిందని, అట్టి చేనేత పరిశ్రమను పరిరక్షించుకోవడం మన బాధ్యత అని తెలిపినారు. చేనేత వస్త్రాలు పర్యావరణ హితాలని, వాటిని ధరించడం వల్ల శారీరక ఆరోగ్యముతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని కావున అందరూ చేనేత వస్త్రాలను ధరిస్తూ చేనేత పరిశ్రమకు చేయూతనిద్దామని, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భారత చేనేత పరిశ్రమను మనమే సంరక్షించుకోవలసిన అవసరం ఉందని తెలిపినారు, మనమందరం చేనేత కార్మికులను ఆదరించి వారికి ఉపాధి కల్పించాలని అనుకున్నప్పుడే అట్టి పరిశ్రమ నిలబడుతుందని తెలిపినారు. ముఖ్యంగా యువత చేనేత వస్త్రాలకు ప్రాధాన్యతని ఇస్తూ భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలని, మనమందరం చేనేత వస్త్రాలను ధరించాలని అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అసంపూర్తి పనులు అవస్థల్లో ప్రజలు



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి ఆంజనేయులు: గజ్వేల్, సిద్దిపేట లాగా జిల్లా కేంద్రంలోనూ సమీకృత మార్కెట్ భవనాన్ని నిర్మించాలని గత ప్రభుత్వం భావించింది. దానికి అనుగుణంగా మెదక్ పట్టణంలోని నీటి పారుదల శాఖ భవనాల సముదాయంలోని ఎకరాల స్థలంలో ఎస్ఎస్ సీ నిధులు రూ.11,50 కోట్లతో పనులు ప్రారంభించారు. నెలలు గడుస్తున్నా అసంపూర్తిగానే ఉంచడంతో వ్యాపారులు,ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.సమీకృత మార్కెట్ భవనాన్ని మొదట పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్మించేందుకు పాలకవర్గ సభ్యులు తీర్మానించి పనులు ప్రారంభించారు. అక్కడ మార్కెట్ వద్దని, విద్యార్థులకు ఇబ్బందులు తలె త్తుతాయని కొందరు పూర్వ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో అక్కడ పనులు నిలి వేశాడు. తరువాత ఆర్డీవో, నీటి పారుదల కార్యాలయాల ప్రాంగణంలో రెండెకరాల స్థలాన్ని ఎంపిక చేశారు. అందులో చాలా ఏళ్ల కిందట నాటిన భారీ వృక్షాలను తొలగించి గతేడాది శరవేగంగా పనులు ప్రారంభించారు. కానీ నిధుల కొరత కార ణంగా అసంపూర్తిగానే మిగిలిపోయాయి.జీ ప్లస్ వన్ సామర్థ్యంతో సమీకృత మార్కెట్ పూర్తయితే అమ్మకు, కొనుగోలుదారులకు ప్రయోజనం కలుగుతుంది. ప్రస్తుతం పెద్ద బజార్ సమీపంలోని కూరగాయల మార్కెట్లో రోడ్లపై కూర్చొని రైతులు అమ్ముతున్నారు.. దీంతో మార్గంలో వెళ్లే ప్రజజలు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీనికితోడు అన్ని రకాల వస్తువులు ఒకే దగ్గర దొరక్కపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్ భవనం పూర్తయితే పార్కింగ్ తోపాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గి అన్ని వస్తువులు ఒకే దగ్గర తక్కువ ధరలకే దొరికే అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి నిధులు త్వరగా మంజూరు చేసి పనులను పూర్తి చేసి సమీకృత మార్కెట్ను అందుబాటులోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరంతున్నారు.



# ప్రజాయుద్ధనౌక గద్దర్ కు నివాళి

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసీదాస్ నాయకులు నర్సింహారెడ్డి రవీందర్ రెడ్డి కృష్ణారెడ్డి శ్రీనివాస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# దూప్ సింగ్ తండా బ్రిడ్జి పనులు సత్వరమే పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :



హవేలీ ఘనపూర్ మండలం ధూప్ సింగ్ తండాలో నిర్వహించిన స్వచ్ఛధనం -పచ్చదనం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ధూప్ సింగ్ తండాలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. మొక్కలు నాటి నీరు పోశారు. ధూప్ సింగ్ తాండ మార్గమధ్యలో ఉన్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దూప్ సింగ్ తాండ బ్రిడ్జి పనులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. పచ్చదనం పరిశుభ్రత వల్ల ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం.. స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు హవేల్ ఘనపూర్ మండలం ధూప్ సింగ్ తాండ వద్ద, కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛదనం- పచ్చదనంతో సంపూర్ణ ఆరోగ్యం అన్నారు . ఆరోగ్య మెదక్ జిల్లా అనే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పచ్చధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు.స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించాలని, నర్సరీ లో మంచి మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన మేర గ్రామంలో పచ్చదనం పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి సాధ్యయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పారిశుధ్య నిర్వహణ పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు.హస్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని ఆ దిశగా మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.



ములుగు ప్రతినిధి శ్యామ్:ములుగు జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం బాధ్యతలు స్వీకరించారు ములుగు జిల్లా పరిషత్ పాలకవర్గం,జెడ్పీ చైర్మన్ పదవీ కాలం మంగళవారంతో గడువు ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కు,ములుగు జిల్లా పరిషత్ పాలక వర్గానికి ప్రత్యేక అధికారిగా నియమించగా ఆయన బాధ్యతలు చేపట్టారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ సంపత్ రావు, డిప్యూటి సి ఈ ఓ (ఎఫ్ ఏ సి)%+%. జవహర్ రెడ్డి, ములుగు ఎం పి డి ఓ రామక్రిష్ణ, జిల్లా పరిషత్ అధికారులు దివాకర టి ఎస్ ను కలిసి పూలమొక్కను అందచేసి శాలువాతో సత్కరించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794